క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

మంచాల: మంచాల మండలంలో సోమవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పర్యటించను న్నారని ఎంపీడీఓ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నోములలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం 10:30 గంటలకు మంచాల మండల కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు పంపిణీచేస్తారన్నారు. అనంతరం రంగాపూర్, చీదేడ్, ఎల్లమ్మ తండా, బోడకొండ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకాగలరని ఎంపీడీఓ కోరారు.

13న సర్వసభ్య సమావేశం

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అనిత విజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని విభాగాల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

ఎస్‌ఐ శ్రీనుకు సన్మానం



ఎస్‌ఐని సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: ఇటీవల తలకొండపల్లి ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనును పీఎస్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్ ఆదివారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ రవి, స్వామిగౌడ్, మహేశ్, బాలకృష్ణ, సాయిరాం, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న హరిత

తుర్కయంజాల్: మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ 24వ వార్డు మిథానీ కాలనీలో ఆదివారం రూ.35 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే పల్లెల అభివృద్ధి

ఆరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

మంచాల: గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్లలో గ్రామ పంచాయతీ నిధులు రూ.2లక్షలతో కోట మైసమ్మ సమీపంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సత్తయ్య, నాయకులు చంద్రయ్య, యాదగిరి రెడ్డి, సురేష్, అనిల్ రాజ్, ప్రవీణ్, కుమార్, ఐలయ్య, శంకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యార్థి దశనుంచే లక్ష్యం ఎంచుకోవాలి

సర్పంచ్ జంగయ్య



యువతీయువకులను సన్మానించిన నాయకులు

యాచారం: ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కుటుంబాల్లో ఆర్థిక ప్రగతితో పాటు పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కుతుందని గడ్డమల్లయ్యగూడ సర్పంచ్ అచ్చెన జంగయ్య పేర్కొన్నారు. తాజాగా ప్రకటించిన ఫలితాల్లో పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, తపాలా శాఖల్లో ఉద్యోగాలు సాధించిన 20 మంది యువతీ, యువకులను ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశ నుంచే గొప్ప లక్ష్యంతో కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



ఆమనగల్లు: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నేతలు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్

ఇబ్రహీంపట్నం: నేడో, రేపో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్న నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేస్తున్నారు. పక్షం రోజులుగా విరామం లేకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డుల్లో సుమారు రూ.20 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను నిర్వహించారు. అదేవిధంగా రూ.75 లక్షలతో నిర్మించనున్న ఇబ్రహీంపట్నం గ్రంథాలయ అదనపు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే బలం

యాచారం: మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ తదితర పార్టీలకు చెందిన 70 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే వృథా అవుతుందని అన్నారు. బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే బలం అన్నారు. మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్య భాషా, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, సీనియర్ నాయకుడు యాదయ్యగౌడ్, మండలి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పిస్తాం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో దాదాపు 50 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పోలెపల్లి ఎంపీటీసీ సభ్యుడు కుమార్, సింగంపల్లి సర్పంచ్ ప్రేమలత, నాయకులు నర్సింహ, యాదయ్య, సైకలాబ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం

- జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ దశరథనాయక్ అన్నారు. మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ నిధులు రూ.4.15లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జెడ్పీటీసీ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ ముత్యాలు, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, భిక్షపతి, కిష్టయ్య, వెంకటేశ్, చంద్రయ్య, బాలమణి, సత్తయ్య, యాదయ్య, వెంకటయ్య, శివ, విష్ణు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన

కడ్తాల్: సీఎం కేసీఆర్ సంక్షేమ పాలనను చూసి అన్నివర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చరికొండలో గ్రామానికి చెందిన 50 మంది బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కర్ణాకర్, రాజు, శ్రీశైలం, ఎల్లయ్య, రమేశ్, సురేశ్,కిరణ్, సాయిలు, కృష్ణయ్య, అంజి, సాయిలు, రమేశ్, యాదయ్య, శంకర్, సాలయ్య తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ భారతమ్మ, నాయకులు నర్సింహగౌడ్, జంగయ్య, సాబేర్, రాములు, జంగయ్య, పర్వతాలు, జంగయ్య, ముత్యాలు, కృష్ణయ్య, వెంకటయ్య, అంజయ్య, నర్సింహ దుర్గయ్య తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఆమనగల్లు: సమస్యలన పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఆమనగల్లు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కార్మికులు మాట్లాడుతూ.. జీఓ నం.8 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్మికులు పద్మ, సత్యమ్మ, శంకరమ్మ, ఈశ్వరమ్మ, సుగుణమ్మ,ఆశమ్మ, రాములమ్మ, అలివేలు, గిరిజ, పెంటమ్మ, అనంత, సఫియాబేగం, భీమమ్మ, ఇందిరమ్మ, పార్వతమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి నిరసన..

మంచాల: మధ్యాహ్న భోజన కార్మికుల నిరసనలు ఆదివారంతో 11వ రోజుకు చేరుకున్నాయి. మంచాల మండల కార్యాలయం ఎదుట కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. పాట రూపంలో తమ సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ, నాయకురాలు సరిత, ఆలివేలు, సంతోష, రంగమ్మ, పద్మమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలను జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ ఆదివారం పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ భారతమ్మ, వైస్‌ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, నాయకులు వీరయ్య, సాబేర్, జంగయ్య, అంజయ్య, కృష్ణయ్య ఉన్నారు.

'ఫార్మాడీ'తో ఉజ్వల భవిష్యత్

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని గుంతపల్లిలో గల అవంతి విద్యాసంస్థల ఆవరణలో ఫార్మసీ కళాశాల విద్యార్థులకు అవెనిడా ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో వైద్య పరిశోధనా విధానంపై ఒక్కరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవెనిడా ఇన్నోవేషన్ ఫార్మ్‌డీ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ కార్తీక్, మేనేజర్ బీ.ప్రణయ్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఫార్మ్‌డీ కోర్సు పూర్తయిన తర్వాత మన దేశంతో పాటు విదేశాల్లో అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఫార్మాడీ కోర్సుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ బాలాజీ, హెచ్‌ఓడీలు మంజుల, రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లపై చిన్నచూపు తగదు

- సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్



సభకు తరలివెళ్తున్న శ్రీకాంత్ తదితరులు

యాచారం: తెలంగాణలోని రాజకీయ పార్టీలన్నీ ముదిరాజు కులస్తులను ఓట్ల కోసమే వాడుకుంటున్నారని.. వచ్చే ఎన్నికల్లో సీట్లు ఇవ్వకపోతే మా సత్తా చూపిస్తామని యాచారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. నగరంలో ఆదివారం జరిగే ముదిరాజ్ మహాగర్జన సభకు యాచారం మండలం నుంచి శనివారం ఆ సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీసీ కులాల్లో అత్యధికఓటు శాతం ఉన్న ముదిరాజులను చిన్నచూపు చూస్తే రాజకీయ పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఐక్యతతో హక్కులు సాధించుకుందామనఅనరు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేశ్, కొండల్, దుర్గయ్య, మహేందర్, నర్సింహ, వినోద్, భిక్షపతి, శ్రీను, రమేష్, వీరయ్య పాల్గొన్నారు.

ఉప్పల వెంకటేశ్‌కు సన్మానం



ఆమనగల్లు: ఉప్పలను సత్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు: మిషన్ భగీరథ పథకం వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను ఆదివారం ఆమనగల్లు పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని ఉప్పల వెంకటేశ్ నివాసంలో ఆమనగల్లు బీఆర్‌ఎస్ నాయకులు ఉప్పల వెంకటేశ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, కిరణ్, జగన్, రాములు, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

రావిచేడ్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో..

కడ్తాల్: మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను రావిచేడ్ ఎంపీటీసీ గోపాల్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ చైర్మన్‌గా ఉన్న మిషన్ భగీరథ పథకానికి వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేశ్‌కి స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, నాయకులు రవి కుమార్, శ్రీశైలంగౌడ్, శ్రీశైలంయాదవ్, రమేశ్, రాజు, ఆంజనేయులు, మహేశ్, సునీల్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ను తరిమికొడదాం



పెద్దఅంబర్‌పేట: కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

- పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: సోనియా గాంధీ ప్రకటించిన అరు గ్యారంటీ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన కాంగ్రెస్ పథకాల ప్రచారానికి మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. మోసపూరిత హామీలతో మభ్యపెట్టే బీఆర్‌ఎస్ పార్టీని ఎన్నికల్లో తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సంపూర్ణ విజయశేఖర్‌రెడ్డి, బీ–బ్లాక్ అధ్యక్షుడు భాస్కరాచారి, కౌన్సిలర్లు రాజేందర్, జయశ్రీ, సుజాత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఇబ్రహీంపట్నం రూరల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారానికి చెందిన 200 మంది యువకులు తొర్రూర్‌లో మల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్



బండ ప్రకాశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: ప్రతి గ్రామంలో మత్స్యకారుల సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. ప్రభుత్వం అందించే రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో తలకొండపల్లి గ్రామ నూతన మత్స్యకార సొసైటీ కమిటీని ఇటీవల ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు నూతన మత్స్యకారుల సొసైటీ సభ్యులు హైదరాబాద్‌లో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సొసైటీ సభ్యుల రిజిస్ట్రేషన్ పత్రాలను బండప్రకాశ్ వారికి అందజేశారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తగిన సహాయ సహకారాలుంటాయని బండ ప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింహ, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు యాదయ్య, రొయ్యల యాదయ్య, జంగయ్య, శ్రీశైలం, రామాంజనేయులు, లక్ష్మయ్య, పోచయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి



పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఆమనగల్లు: మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలో ఎనుమల మల్లారెడ్డి వ్యవసాయ పొలంలో ఆదివారం ఆమనగల్లు పట్టణానికి చెందిన సూర్య అగ్రిషాప్ మరియు రాశి సీడ్స్ ఆధ్వర్యంలో పత్తిపంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిపంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు, సాగుపై అవగాహన కల్పించారు. ఆధునిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని రాశి సీడ్స్ ఆర్‌ఎం ప్రసాద్ వివరించారు. పత్తిపంట సాగులో మెలకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బ్రహ్మయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసులు, మధుసూదన్, సురేశ్ పాల్గొన్నారు.


జేడీ కార్యాలయ ముట్టడికి తరలిరండి

- గొర్రె–మేకల పెంపకందారుల సంఘం

తలకొండపల్లి: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లోని పశు సంవర్ధక శాఖ జేడీ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్నికి గొర్ల పెంపకందారులు తరలిరావాలని ఆ సంఘం మండల కార్యదర్శి పెంటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 1,611 యూనిట్లుండగా, 2018, 2023 సంవత్సరాల్లో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 865 యూనిట్లకే గొర్రెలను పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఇంకా 746 యూనిట్లకు గొర్రెలను పంపిణీ చేయలేదని ఆయన వాపోయారు. కేసీఆర్ ప్రభుత్వం గొల్ల, కురుమలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని చెప్పారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల గొల్ల, కరుమలు, ప్రతి ఇంటికి ఒక్కరు చొప్పున తరలి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిన్న మల్లయ్య, ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, సహాయ కార్యదర్శి మల్లయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

ఆమనగల్లులో ఆశ కార్యకర్తల వంటావార్పు



నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

ఆమనగల్లు: ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో ఆదివారం వారు వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆశ కార్యకర్తలకు రూ.18 వేల వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, 5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సల్మాబీబీ, మంజుల, విజయ, వసంత, చంద్రకళ, వరలక్ష్మి, లక్ష్మమ్మ, సుశీల, పార్వతి, రోహిణి, కుమారి, పద్మ, రజిత, ఈశ్వరమ్మ, శమంత, బాగ్యమ్మ, అలివేలు, కవిత తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



జెడ్పీహెచ్‌ఎస్ 1986-87 బ్యాచ్ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: నల్లగొండ జిల్లా చండూరు జెడ్పీహెచ్‌ఎస్ 1986–87 ఎస్‌ఎస్‌సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇబ్రహీంపట్నంలోని సిరి నేచర్స్ వ్యాలీలో ఆదివారం ఘనంగా జరిగింది. మూడున్నర దశాబ్దాల అనంతరం కలుసుకున్న మిత్రులు ఒక్కసారిగా ఉద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పాతరోజులు నెమరువేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పదోతరగతి వరకు చదివిన తమలో ఎందరో డాక్టర్లు, తహసీల్దార్లు, అడ్వకేట్లు, ఆర్టీసీ డిపో మేనేజర్లు, విద్యాసంస్థల నిర్వాహకులుగా ఉన్నతస్థాయిల్లో ఉండటం తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. ఇక నుంచి బ్యాచ్ తరఫున ఒక కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేసి గ్రూపు సభ్యులకు అవసరమైన సందర్భాల్లో ఆదుకోవాలని.. ప్రతియేటా గెట్ టు గెదర్‌లు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసిన రాంబాబు, సతీష్, డా.అరవింద్, కృష్ణ, సుకన్య, శేఖర్‌రెడ్డి, రామస్వామి,మాధవి, గంజి వెంకటేశ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

- నరేంద్ర మోదీ చిత్రపటాలకు బీజేపీ నేతల క్షీరాభిషేకం



ఆమనగల్లు: నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

ఆమనగల్లు: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జాతీయ నాయకులు ఆచారి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆచారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, నాయకులు రవిరాథోడ్, పద్మ, ప్రశాంత్, శ్రీను, విష్ణువర్ధన్, నర్సింహారెడ్డి, మన్యానాయక్, వెంకటేశ్, సాయిలాల్, కాసుల వెంకటేశ్, పెద్దయ్యయాదవ్, వెంకటేశ్‌గౌడ్, రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వర్సిటీపై హర్షం

మంచాల: దేశ సమగ్ర అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలో మండల బీజేపీ ఇన్‌చార్జి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల బూత్ స్వశక్తి కరణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మంచాల చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటనలపై హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నారాయణ్ యాదవ్, రాష్ట్ర నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, భాషయ్య, మండల అధ్యక్షుడు గోవర్ధన్‌చారి, ప్రధాన కార్యదర్శులు రాజు, రాజేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పాండు, నర్సింహ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి యాచారం మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ, రూ.వేలాది కోట్ల నిధులతో పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మోదీకి అభినందనలు తెలుపుతూ బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, నాయకులు రమేష్, కాంతికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, భాష, వేణు, కృష్ణ, రాజు, హరికిషన్, మల్లేష్, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.